


# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 31 | మే | 2024 పేజీలు: 4


## జూన్ 2న ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జిల్లా కలెక్టర్ జెండగే హనుమంత్



భువనగిరి,మే 30 (ప్రజాజ్యోతి): జూన్ 2 వ తేదీన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాట్లను పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే అధికారులకు సూచించారు.గురువారం నాడు కాన్ఫరెన్స్ హాలులో ఆయన అన్ని శాఖల అధికారులతో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఏర్పాట్లను సమీక్షిస్తూ. జూన్ 2వ తేదీన ఉదయం 9.00 గంటలకు సమీకృ త,జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతకవిష్కరణ జరుగు తుందని, అంతకు ముందు భువనగిరి,పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీ రులకు నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమాలకు, సంబంధించిన అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు.



## గెలుపుపై ఎవరి ధీమా వారిదే..

### ఫలితాలకు మిగిలింది నాలుగు రోజులే...

### తీవ్ర ఉత్కంఠ

నాంపల్లి, మే,30(ప్రజాజ్యోతి): లోక్ సభ ఎన్నికలు ఈనెల 17న పోలింగ్ జరిగిన విషయం పాఠకులకు విధితమే.. పార్లమెంటు ఎన్నికల ఫలితాల గడువు సమీపిస్తుండడంతో భువనగిరి పార్లమెంటు నేతల్లో, ప్రజల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఫలితాల కోసం ఇక మిగిలింది. నాలుగు రోజులు మాత్రమే.. ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కూడా ముగిసింది.ఇక తర్వాయి భాగం ఎన్నికల ఫలితాలు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు, ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఫలితాల కోసం పార్టీ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు వారితో పాటు ప్రజలు ఎదురు చూడటం మొదలైంది ఎవరు గెలుస్తారు..? ఎంత మెజారిటీ గెలుస్తారు..! అని ప్రజలు అనుకుంటున్నారు.నాయకులు,కార్యకర్తలు ఎక్కడ నలుగురు కలిసినా మనం గెలుస్తున్నామా.. ఎంత మెజారిటీ గెలుస్తున్నాము..అనే మాటలు వినబడుతున్నాయి. ఏ పార్టీకి వారే మన పార్టీ అభ్యర్థి గెలుస్తున్నాడు.ఎంత మెజార్టీతో గెలుస్తాడు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపి, సిపిఎం, స్వతంత్ర పార్టీ అభ్యర్థులు గెలుపుపై ఎవరి ధీమా వారిదేనని అనుకోవడం చూస్తున్నాం..

### 15 రోజులలో పెండింగ్ వేతనాలు ఇవ్వాలి.. లేనిచో జూన్ 15 నుండి

# సమ్మెకు సిద్ధం

### మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్

మిర్యాలగూడ,మే 30, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు జీఓ నెంబర్ 60 ప్రకారం ఇప్పించడం తోపాటు, తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని,లేకుంటే జూన్ 15 నుండి సమ్మెకు వెళ్తామని గురువారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయుసి అనుబంధం ) నాయకులు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సమరద్ శ్రీనివాస్ కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు ఎండి.సయీద్ మాట్లాడుతూ జీఓ నెంబర్ 60 ప్రకారం నెలకు 15,094 వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కేవలం నెలకు రూ 10,500 రూపాయల వేతనం ఇస్తూ, ఈఎస్ఐ,పిఎఫ్,జమ క్లియరెన్స్ చూపించడం లేదన్నారు. పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే ఇప్పించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ సిబ్బందిని గవర్నమెంట్ కాంట్రాక్టు ఉద్యోగులుగా



గుర్తించి, కనీస వేతనం రూ.24,000 చెల్లించాలని కోరారు. ఆర్జిత సెలవులు అమలు చేయాలని, 10 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని,కార్మికులందరికీ బీమాసౌకర్యం కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ క్లియరెన్స్ చూపించాలని కోరారు. తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, లేనిచో నోటీసు ఇచ్చిన 15 రోజుల తదుపరి సమ్మెకు వెళ్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సైదులు, అంజిబాబు, కొండల్, హుద్దూస్, నాగరాజు, శ్యామల, శాంతమ్మ, పర్వీన్, కళమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులో ఉద్యోగ అవకాశాలు




### రెండు సంవత్సరాలు కాంట్రాక్టు పద్ధతిలో..

### రిటైర్డ్ అయిన వారికి ప్రాధాన్యత

నల్గొండ,మే 30, (ప్రజాజ్యోతి): నల్గొండ జిల్లా ఫాస్ట్ ట్రాక్ సెషన్స్ కోర్టులోని కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకుగాను 2 సంవత్సరాలు కాంట్రాక్టు పద్ధతి పై సీనియర్ అసిస్టెంట్, స్టెనోగ్రాఫర్ గ్రేడ్ -3, టైపిస్టు, డ్రైవర్, ఆఫీస్ సబార్డినెట్ పోస్టులలో పనిచేసేందుకు అర్హులైన విశ్రాంతి పొందిన జుడీషియల్ ఉద్యోగులు, అలాగే ఇతర అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ ఒక ప్రకటనలో తెలిపారు.

అభ్యర్థులు జూన్ 7 సాయంత్రం 5 గంటలలోగా పూర్తి చేసిన దరఖాస్తులను ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి నల్గొండ పేరు మీదుగా సీల్డ్ కవర్లో లేదా కొరియర్ ద్వారా పంపించవచ్చని తెలిపారు.సీనియర్ అసిస్టెంట్ -1,సెనోగ్రాఫర్ గ్రేడ్- 3 ఒక పోస్టు, టైపిస్టు -2 పోస్టులు, డ్రైవర్-1 పోస్టు, ఆఫీస్ సబార్డినేట్-3 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ తెలిపారు.అభ్యర్థులు దరఖాస్తులను సీల్ కవర్ల ద్వారా మాత్రమే పంపించాలని, నేరుగా ఇచ్చే దరఖాస్తులు స్వీకరించబడవని స్పష్టం చేశారు.తెలంగాణ జ్యుడీషియల్ మినిస్టేరియల్ సర్వెంట్లుగా పనిచేసి విశ్రాంతి పొందిన వారైతే జూలై 1, 2024 నాటికి 65 సంవత్సరాలు లోపే ఉండాలని, తెలంగాణ జ్యూడిషియల్ మినిస్టీరియల్ సర్వీస్ లో పనిచేసిన వారు మాత్రమే అర్హులుగా ఉంటారని తెలిపారు .విశ్రాంతి పొందిన తెలంగాణ జ్యుడీషియల్ మినిస్టేరియల్ స్టాఫ్ అందుబాటులోని పక్షంలో ఇతర అభ్యర్థులను ఈ పోస్టులకు తీసుకోవడం జరుగుతుందని, వారికి జూలై 1, 2024 నాటికి 18 నుండి 34 సంవత్స రాలు లోపు వయసు ఉండాలని, ఎస్సీ, ఎస్టీ,ఈ డబ్ల్యు ఎస్ వారికి 5 సంవత్సరాల

..మిగతా 2లో

# ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

చౌటుప్పల్ మే 30 ( ప్రజా జ్యోతి ) మండలం లోని ఎల్లంబావి గ్రామానికి చెందిన వనం లక్ష్మణ్ తండ్రి ప్రభాకర్ (20) గురువారం రోజు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని స్థానికులు తెలిపారు. ఆత్మ హత్యకు గల కారణాలు తెలియల్సి ఉంది, యువకుడి బంధువులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.మృతు దేహాని చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# వెంకట్రాంపురం గ్రామంలో అలుముకున్న విషాద ఛాయలు




గరిడేపల్లి మే 30(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం గోపాలపురంలో బుధవారం బైక్ అదుపు తప్పి డివైడర్ ను ఢీ కొట్టడంతో కుర్ర సైదులు, అతని తమ్ముని కూతురు శ్రీనిజ అక్కడికక్కడే మరణించగా, సైదులు కూతురు సౌమిక కి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో సైదులు స్వగ్రామం అయిన గరిడేపల్లి మండలం వెంకట్రాంపురం గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. సైదులు ఊర్లో వాళ్ళందరినీ నోరారా పలకరిస్తూ అందరితో కలుపుగోలుగా ఉండేవాడని, గ్రామంలో జరిగే పండుగలకు సంబంధించి అన్ని కార్యక్రమాలలో పాల్గొనే వాడని, రెండు రోజుల క్రితం యాదవులు జరుపుకునే గంగమ్మ జాతర లో పాల్గొని అతను ఉంటున్న చౌటపల్లి గ్రామానికి తిరిగి వెళ్ళే క్రమంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం చాలా దురదృష్టకరమని గ్రామ ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. కాగా కుర్ర సైదులు, శ్రీనిజ ల మృతదేహాలకు గురువారం అంత్యక్రియలు నిర్వహించారు



# మెకానిక్ కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందచేత

కొండ మల్లేపల్లి మే 30 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలో కారు మెకానిక్ చేసే అంజి అనారోగ్యంతో మంగళవారం రోజున మృతి చెందాడు.ఇతను ఎన్నో సంవత్సరాలనుండి హైదరాబాద్ రోడ్డు నందు గల కారు మెకానిక్ షెడ్ లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.మృతుడికి భార్య, ఇద్దరు ఆడ పిల్లలు, ఒక అబ్బాయి కలరు.అనంతరం విషయం తెలుసుకున్న తోటి మెకానిక్ అసోసియేషన్ మిత్రులు అందరూ కలిసి ఆల్ మోటార్ మెకానిక్ ఫీల్డ్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు సీమర్ల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తమ వంతు బాధ్యతగా మానవత్వంతో ఒక లక్ష రూపాయలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందచేసారు.ఈ కార్యక్రమంలో మక్బుల్,రాము, శ్రీనివాస్, ఆంజనేయులు, సైదులు, తిరుపతయ్య, హనుమంత్, అంజి, చారి, మహేష్, ఆటో మెకానిక్ మబుల్ తదితరులు పాల్గొన్నారు.



# కోర్టులో ఉద్యోగ అవకాశాలు

మొదటి పేజీ తరువాయి...

వయసు మినహాయింపు ఉంటుందని, దివ్యాంగులకు 10 సంవత్సరాల వయసు మినహాయింపు ఉంటుందని వెల్లడించారు. సీనియర్ అసిస్టెంట్ పోస్టుకు ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి డిగ్రీ ఉండాలని, కంప్యూటర్ నైపుణ్యం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, స్టేనోగ్రాఫర్ గ్రేడ్- 3 పోస్టుకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉండి తెలంగాణ ప్రభుత్వం ద్వారా టెక్నికల్ ఎగ్జామినేషన్ ఇంగ్లీష్ హయ్యర్ గ్రేడ్ తప్పనిసరిగా పాస్ అయి ఉండాలని, పేర్కొన్నారు. టైపిస్టు పోస్టుకు బ్యాచులర్స్ డిగ్రీ తోపాటు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టెక్నికల్ ఎగ్జామినేషన్ ద్వారా నిర్వహించిన ఇంగ్లీష్ టైప్ రైటింగ్ హైయర్ గ్రేడ్ ఉత్తీర్ణత లేదా తత్సవాన అర్హత కలిగి ఉండాలని తెలిపారు. డ్రైవర్ పోస్ట్ కు ఎస్ ఎస్ సి ఉత్తీర్ణులై తెలుగు, ఉర్దూ, హిందీ లేదా ఇంగ్లీష్ లలో రాయడం లేదా చదవడం వచ్చి ఉండాలని, లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఆఫీస్ సబార్డినేట్ పోస్టుకు 7 నుండి 10 వ తరగతి పాస్ అయి ఉండాలని, పదవ తరగతి కన్నా ఎక్కువ ఉన్నవారిని ఈ పోస్టులకు అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. పైన పేర్కొన్న పోస్టులకు టైపు రైటింగ్ షార్ట్ హ్యాండ్ స్టెనోగ్రాఫర్ గ్రేడ్- 3 కి అలాగే టైప్ పోస్టులకు పరీక్ష ఉంటుందని, డ్రైవర్ పోస్ట్ కు డ్రైవింగ్ టెస్ట్ ఉంటుందని వెల్లడించారు.అభ్యర్థులు దరఖాస్తు తో పాటు, వారి విద్యార్హులకు సంబంధించిన ధ్రువీకరించిన కాపీలను, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్, కులం, ధృవపత్రము, ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ కార్డు, లోకల్ నాన్ లోకల్ సర్టిఫికెట్, సొంత చిరునామా కలిగిన రిజిస్టర్ పోస్టు చేసేలా 30 రూపాయల స్టాంపులు అతికించిన కవర్ ను జత చేసి జూన్ 7 సాయంత్రం 5 గంటలలోగా పంపించాలని ,జూన్ 7 తర్వాత వచ్చిన దరఖాస్తులను ఎటి పరిస్థితులలో అనుమతించడం జరిగిందని స్పష్టం చేశారు.

# ముగ్గురు తహశీల్దార్ లు,విఆర్ఓను జైలుకు పంపిన నల్గొండ టాస్కోఫోర్స్ పోలీసులు

నిడమనూరు,మే30(ప్రజాజ్యోతి):నల్గొండ జిల్లా నిడమనూరు మండలంలోని అసైన్డ్ భూముల కేటాయింపులో ముగ్గురు తహశీల్దార్ లు అక్రమాలకు పాల్పడ్డారని అభియోగంతో ఆ ముగ్గురు తహశీల్దార్లను, వీఆర్వో ను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేసి విచారిస్తున్నారు.టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లాలో ముగ్గురు తహసిల్దార్ లను, ఒక వీఆర్వోను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేసి విచారించి చేస్తున్నట్లు సమాచారం. నిడమనూరు మండలంలో అసైన్డ్ భూముల కేటాయింపులో అక్రమాలకు పాల్పడ్డారని అభియోగంతో ముగ్గురు తహసిల్దార్లను, వీఆర్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు.నిడమనూరు మండలం తుమ్మడం శివారులోని 9 ఎకరాల ప్రభుత్వ భూమిని అసైన్డ్ కమిటీ తీర్మానం లేకుండానే పలువురికి పట్టాలు చేసినట్లు తెలిసింది. అందులో వీఆర్వో వద్ద బినామీగా ఉన్న ఒక వ్యక్తి భార్య, తండ్రి పేరిట అక్రమంగా పట్టా చేసినట్లు అభియోగాలు ఉన్నాయి. మారుతివారి గూడెంకు చెందిన పలువురు ప్రభుత్వ భూములను పట్టాలు చేయించుకున్నారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు.కాగా మారుతివారి గూడెం వాసి, న్యాయవాది మారుతి వెంకట్ రెడ్డి రెండు సంవత్సరాల క్రితం ఈ విషయంపై హైకోర్టులో పిల్ వేశారు. అందుకు స్పందించిన కోర్టు సమగ విచారణ చేసి కాగా మారుతివారి గూడెం వాసి, న్యాయవాది మారుతి వెంకట్ రెడ్డి రెండు సంవత్సరాల క్రితం ఈవిషయంపై హైకోర్టులో పిల్ వేశారు. అందుకు స్పందించిన కోర్టు సమగ్ర విచారణ చేసి వివరాలను అందజేయాలని కోరింది. అప్పటి జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ కూడా విచారణకు చేపట్టారు. ఈ విషయంపై 2022లో నిడమనూరు పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదయింది. ఈ కేసును నల్లగొండ కు బదిలీ చేశారు. కాగా టాస్కోఫోర్స్ పోలీసులు సమగ్రంగా విచారించి అప్పట్లోపని చేసిన ముగ్గురు తహసిల్దార్లను, తుమ్మడం వీఆర్వో ను అరెస్ట్ చేశారు.అదేవిధంగా గత ప్రభుత్వంలో ధరణి అప్లేషన్ ను అనుకూలంగా తీసుకొని ప్రభుత్వభూములు మరియు ఎస్సీ,ఎస్టీలకు కేటాయించిన లావునిపట్టా భూములను గత ప్రభుత్వంలోని రాజకీయ నాయకులకు మరియు స్థానిక భూస్వాములకు అక్రమంగా అప్పజెప్పిన విషయంపై విచారణ నిమిత్తం ప్రస్తుత హుజూర్నగర్ ఎమ్మార్వో మందడి నాగార్జున రెడ్డి ఇతను గతంలో నిడమనూరు మండల ఎమ్మార్వో గా మరియు నల్గొండ మండల ఎమ్మార్వోగా పనిచేసినప్పుడు ఎన్నో అవకతవకలు, అవినీతి అక్రమాలు జరిగాయని జిల్లా కలెక్టర్ గారు విచారణ జరిపి ఎమ్మార్వో మందడి నాగార్జున రెడ్డిపై, ఎమ్మార్వో దేశా నాయక్, ఎమ్మార్వో నాగరాజు క్రిమినల్ చర్యలు మరియు డిపార్ట్మెంట్ చర్యలకు సిఫార్సు చేసి నల్గొండ జిల్లా నిడమనూరు పోలీస్ కు ఆదేశాలు జారీ చేయగా నల్గొండ పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేసినట్లు తెలిసింది ఇందులో ప్రభుత్వ భూమి 120 ఎకరాలకు పైగా మాయమైనట్లు తెలుస్తోంది. కానీ ఫిర్యాదులో మాత్రం 12-14 ఎకరాలు మాత్రమే కేసు నమోదు అయినట్టు ఉంది. దీని వెనుక గత ప్రభుత్వ పెద్దల హస్తం ఉన్నట్టు పోలీసుల విచారణలో తెలుస్తుంది. ఈ కేసులో ముగ్గురు ఎమ్మార్వోలు మందడి నాగార్జున రెడ్డి, దేశ్యానాయక్, నాగరాజు ఇప్పటికే నల్గొండ పోలీసుల అదుపులో ఉన్నారు. గురువారం రాత్రికి మిర్యాలగూడ సబ్ జైలుకు రిమాండ్ కు తరలించినట్లు నల్గొండ జిల్లా పోలీసులు పేర్కొన్నారు.







## అమాయక రైతుల భూమిని కబ్జా చేసేందుకై గురి

# రైతులపై దౌర్జన్యంగా కర్రలతో దాడి

**మాదే భూమి అని వాపోతున్న బాధితుడు**

మోతె మే 30 (ప్రజాజ్యోతి): అమాయక రైతుల భూమిని కబ్జా చేసేందుకు గురి పెట్టి కొందరు వ్యక్తులు దౌర్జన్యంతో జెసిబిలతో చెట్లు తొలగిస్తుంటే ఆపిన రైతుల పై చేయి చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మోతె మండలం నేరడ వాయి గ్రామానికి చెందిన ధారమల్ల గురువయ్య నానయ్యలకు చెంది సర్వే నంబర్ 229 గల భూమిలో సుమారు ఒక ఎకరం ఐదు కుంటలు ఉండగా గ్రామం లోని కొందరు ఈ సర్వే నంబర్ లో ఎలాంటి భూమి లేదని గత మూడు తరాలుగా వారసత్వంగా వస్తున్న భూమికి వారసులు గా ఉన్న మేము ప్రస్తుతం భూమిని సాగు చేసుకుంటున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పట్టా పాస్ బుక్ ఉన్నప్పటికీ మాపై దౌర్జన్యం చేయడం ఏమిటని ప్రశ్నించారు కొందరు అవగాహన లేక మాపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని వాపోతూ తెలిపారు కత్తులు గోడ్డండ్లు గడ్డ పారలు కర్రలతో దాడి చేయాలని రావడం తో భయపడి వెంటనే 100 కు ఫోన్ చేయడం తో చేయి చేసుకొని సెల్ పగల గొట్టరని బాధితులు వాపోయారు మాకు ప్రాణ హాని ఉన్నదని అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ధారమల్ల గురుయ్య నానయ్య శిరీష తదితరులు పాల్గొన్నారు

# సబ్సిడీపై జీలుగ పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీకి సిద్ధం

## వ్యవసాయ సహాయ సంచాలకులు మార్తి రాజగోపాల్ రావు



కోదాడ టౌన్ మే 30 ( ప్రజా జ్యోతి) : ఈ వానాకాలం సీజన్ కి రైతులకు సబ్సిడీ పై పచ్చిరొట్ట జీలుగ విత్తనాలు కోదాడ , కాపుగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీలో) అందుబాటులో పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని వ్యవసాయ సహాయ సంచాలకులు రాజగోపాల్ రావు గురువారం ఓ ప్రకటనలో తెలియజేశారు. జీలుగు విత్తనాలు కావలసిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం జీరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తో ఏఈఓ ను సంప్రదించి పర్మిట్ స్లిప్ తీసుకొని సొసైటీలో విత్తనాలు తీసుకోగలరు అని తెలిపారు. 30 కేజీల బస్తా పూర్తి ధర 2790/- ప్రభుత్వ సబ్సిడీ రూ 1674 సబ్సిడీ పోను రైతు చెల్లించాల్సిన ధర (30 కేజీల సంచి ధర) 1116/ రూపాయలు మాత్రమే. కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని పాలెం రజనీ, సొసైటీ సీఈఓ లు వెంకటేశ్వర్లు, జానిమియా, రైతులు బొల్లు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా గట్టు సుధాకర్

## ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి గట్టు సుధాకర్

చౌటుప్పల్ మే 30 ( ప్రజా జ్యోతి ) తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చౌటుప్పల్ మండల అధ్యక్షుడు గా దేవలమ్మ నాగారం మత్స్యకార్మిక సంఘం మాజీ అధ్యక్షుడు గట్టు సుధాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి కృష్ణఫర్ గురువారం భువనగిరి లో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గట్టు సుధాకర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి కృష్ణఫర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారుల హక్కుల కోసం కృషి చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధన సమయంలో కేసుల పాలైన ఉద్యమకారులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం తో పాటు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోయిగుర బాబు, లింగం తదితరులు పాల్గొన్నారు.



# విశ్రాంత ఉద్యోగులు ఒంటరిగా గడప వద్దు

## పెన్షనర్స్ భవన్‌లో సామూహిక జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్ మే 30 ( ప్రజా జ్యోతి): విశ్రాంత ఉద్యోగులు ఇంటి వద్ద ఉండి ఒంటరిగా గడప వద్దని సంఘ కార్యాలయంలో సభ్యులందరితో ఆనందంగా ఆట,పాటలతో గడపాలని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని. ప్రమీల, ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల. సీతారామయ్య అన్నారు. గురువారం పట్టణంలోని సంఘ భవనంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి. శ్రీనివాసరావు అధ్యక్షతన మే నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలనుహా సామూహికంగా నిర్వహించారు. ముందుగా అందరితో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూహాఒంటరిగా బాధపడుతూ దిగాలుగా ఉంటే అనేక వ్యాధులు చుట్టుముట్టి వృద్ధాప్యంలో వేధిస్తాయని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సంఘ కార్యాలయానికి వచ్చి ఇక్కడ జరిగే సంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆటపాటలల్లో పాల్గొనడం వలన బాధలన్నీ మరిచిపోయి తోటి వారితో సంతోషంగా ఉంటే వ్యాధులు దరి చేరకుండా ఆయుష్షు మరింత పెరుగుతుందన్నారు. అనంతరం చైర్ పర్సన్ సామినేని. ప్రమీలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ అధ్యక్షులు వేనేపల్లి. శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, లక్ష్మీ నరసయ్య,బొల్లు. రాంబాబు, వెంకటేశ్వరరావు,పొట్ట. జగన్మోహన్ రావు,గడ్డం. లక్ష్మీనరసయ్య, విద్యాసాగర్,అమృతా రెడ్డి, ఖలీల్ అహ్మద్, భ్రమరాంబ, శోభ తదితరులు పాల్గొన్నారు.





# ఆర్థిక సాయం అందించిన మాజీ ఎమ్మెల్యే కిశోర్ కుమార్

తుంగతుర్తి మే 30 (ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన బాలగాని మల్లికార్జున్ గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు ఎక్కి జారిపడి చికిత్స పొందుతూ మరణించడంతో ఆ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ గురువారం అండగా నిలిచారు. ఈ మేరకు మండల బీఆర్ఎస్ నాయకుల ద్వారా ఆ కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు గౌడ్, గోపగాని శ్రీనివాస్ గౌడ్, గోపగాని వెంకన్న గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బర్ల సోమన్న, మాజీ ఉప సర్పంచ్ తెడ్డు హరిబాబు, వార్డు సభ్యులు లింగయ్య, నగేష్, యాకయ్య, చిట్టి, వెంకట చారి, సురేష్, భాస్కర్, సాలయ్య, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ ఉద్యోగులకు ఆర్టీసీ నగదు పురస్కారాలు

మిర్యాలగూడ,మే 30, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ ఆర్టీసి డిపో ఉద్యోగులు కిలో మీటర్ ఆదాయం (ఇపికె) సాధించి ఆర్థికంగా,కేఎంపిఎల్ సాధించి డీజిల్ పొదుపు చేసి ఆయా స్థాయిలలో డిపోను బలోపేతం చేసినందుకు మే నెలలో డ్రైవర్, కండక్టర్లు,మెకానిక్, శ్రామిక్, ఎక్స్‌ట్రా మైలేజ్ విభాగాలలో ఎన్నికయిన ఆదర్శ ఉద్యోగులకు ప్రత్యేకంగా ప్రశంసలు తెలియజేసేందుకు ఆదర్శ అభినందనసభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ నగదు పారితోషికం,ప్రశంసాపత్రాలను డిపో మేనేజర్ బి.పాల్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి నెలలో వీరిని ఆదర్శంగా తీసుకుంటూ ప్రతి ఒక్కరు పురస్కారాలు అందుకొనేందుకు పాటుపడాలని ఆశిస్తున్నానని ఆన్నారు. కార్యక్రమంలోసీఐ భారతిబాయి, ఎంఎఫ్ పుప్పాల యాదగిరి తదితరులున్నారు.



# బాల సాహిత్య సమ్మేళనంలో చింతగూడెం ఉపాధ్యాయుడు



హాలియా,మే30(ప్రజా జ్యోతి) : తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 29 30 తేదీలలో నిర్వహించిన బాల సాహిత్య సమ్మేళనానికి చింతగూడెం హై స్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ సాగర్ల సత్తయ్య కు ఆహ్వానం అందింది. బాల సాహిత్యం దశ దిశలు నిర్ణయించే విధంగా రెండు రోజులుగా ఈ సదస్సులో మేధో మదనం జరిగింది. బాలసాహిత్యం ప్రమాణాలు అనే అంశంపై డాక్టర్ సాగర్ల సత్తయ్య ఈ సదస్సులో ప్రసంగించారు. బాల సాహిత్యంలో పాటించవలసిన భాషా ప్రమాణాలు వస్తు ప్రమాణాలు రూప ప్రమాణాలను ఈ సందర్భంగా సభలో సత్తయ్య వివరించారు. ప్రతిష్టాత్మకమైన ఈ సదస్సులో పాల్గొని ప్రసంగించే అవకాశం కలిగినందుకు సత్తయ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్బిరెడ్డి వేమారెడ్డి ఉపాధ్యాయులు శ్యాంప్రసాద్ పాషా వెంకటయ్య వెంకటేశ్వర్లు మధు లింగయ్య తదితరులు అభినందించారు.

## 4వ తేదీ నాడు సంబరాలు జరుపుకోవడానికి సిద్ధంగా ఉండాలి

**తాళ్లపల్లి శ్రీలత యువజన కాంగ్రెస్ నాయకురాలు**



భువనగిరి,మే 30 (ప్రజాజ్యోతి): జూన్ 4వ తేదీన భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీ తో గెలవ బోతున్నారని దేశ ప్రధాని రాహుల్ గాంధీ కాబోతున్నారని యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మహిళా నాయకురాలు తాళ్లపల్లి శ్రీలత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బి ఆర్ ఎస్ బీజేపీ,పార్టీ లను చిత్తు చిత్తుగా,ఓడించి భువనగిరి ఎంపీ గా,చామల కిరణ్ గెలవ బోతున్నాడని భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరగబోయే

ఈ గెలుపు సంబరాల్లో మహిళ నాయకులు,యువజన, కాంగ్రెస్ నాయకులు అందరు కూడ భువనగిరి లోనిర్వహించే సంబరాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## పందిర్లపల్లి చెరువు హద్దులు నిర్ణయించేందుకు 3టీంలు ఏర్పాటు

**జిల్లా ల్యాండ్స్,సర్వే ఎడి శ్రీనివాస్**




మిర్యాలగూడ,మే 30,( ప్రజా జ్యోతి ): కబ్జాకు గురవుతున్న మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామంలోని పందిర్లపల్లి చెరువు శిఖం భూములకు హద్దులు నిర్ణయించేందుకు మూడు ప్రత్యేక సర్వే టీమ్లను ఏర్పాటు చేసినట్లు నల్లగొండ జిల్లా సర్వే అండ్ ల్యాండ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం చెరువు వద్దకు చేరుకున్న ఆయన చెరువు చుట్టు తిరిగి భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిఖం భూమి సర్వేకు 3 టీంలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రేపట్నుంచి 3 టీంలు సర్వే ప్రారంభించి హద్దులు పెట్టాలని ఆదేశించారు. సర్వే త్వరితంగా పూర్తి చేయాలని కోరారు. నీటిపారుదల శాఖ అధికారులు సర్వే సమయంలో సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ బాలాజీనాయక్, గిర్దావర్లు టీ.రామకృష్ణ,సత్యనారాయణ, సర్వేయర్ ఎండీ.ఖదీర్ తదితరు లున్నారు.

# కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**విత్తన డీలర్లకు అవగాహన సదస్సు**
**దేవరకొండ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్ శ్రీ లక్ష్మి**



కొండ మల్లేపల్లి మే 30 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మరియు పెద్ద అడిసర్లపల్లి మండలాల విత్తన డీలర్లకు పత్తి విత్తనాల అమ్మకాల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కొండమల్లేపల్లి మండలంలోని కోల్ముంతల్ పహాడ్ రైతు వేదిక నందు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా దేవరకొండ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్ శ్రీలక్ష్మి హాజరై వారు మాట్లాడుతూ పత్తి విత్తనాల అమ్మకాల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పత్తి విత్తనాల డీలర్ విధిగా రైతుకు బిల్లులు ఇవ్వాలని, అలాగే రైతు వారిగా పత్తి విత్తనాల అమ్మకాలకు సంబంధించి రిజిస్టర్ మెయింటెన్ చేయాలని సూచించారు. కొండమల్లేపల్లి మండల వ్యవసాయ అధికారి ఎస్ వెంకన్న మాట్లాడుతూ పత్తి



విత్తనాలు అమ్మేటప్పుడు రైతులకు డీలర్లు సహకరిస్తూ ప్రతి రోజు స్టాకు వివరాలు సంబంధించిన రిపోర్టు తమకు పంపాలని సూచించారు. రైతులందరూ కూడా అధికృత డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. పెద్ద అడిసర్లపల్లి మండల వ్యవసాయ అధికారి ఆర్ పాండు మాట్లాడుతూ విత్తన అమ్మకం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోకపోతే విధించే శిక్షలను గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ సర్దార్, డీలర్లు ఆకుతోట వెంకటేశ్వర్లు, వీరగంధం ఆంజనేయులు, తెరాట్పల్లి విటల్ ,రమేష్, శ్రీనివాస్, శోభన్ బాబు, అంజిరెడ్డి, పరమేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం.**

నడిగూడెం ,మే 30 ,ప్రజా జ్యోతి: ప్రజలకు ఆసుపత్రిలో వసతులు మెరుగుపరిచి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి కోటాచలం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి ద్వారా అందుతున్న ఆరోగ్య సేవలు, వసతులు సిబ్బంది పనితీరుపై ప్రజారోగ్య సిబ్బందితో సమన్వయంతో పనిచేసి, అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు. ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు కావలసిన సేవలు అందించి ప్రసవాలు ప్రెస్ జరిగేటట్లు చూడాలన్నారు ఆసుపత్రికి కావాల్సిన వసతులు, మౌలిక సదుపాయాలు, రక్త పరీక్షలు నిర్వహించుటకు లాబ్ టెక్నీషియన్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల నుండి గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి వచ్చే విధంగా చైతన్యం కల్పించాలన్నారు. వారి అవసరాలకను గుణంగా సేవలు అందించాలన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ, ఆసుపత్రిలో ఇంకా కావాల్సినంత సిబ్బంది , లాబ్ టెక్నిషన్ ఫార్మాసిస్టు సీనియర్ అసిస్టెంట్ లను ఏర్పాటు చేయాలని జిల్లా అధికారిని కోరారు .అన్ని వసతులు మానవ వనరులు కల్పించినట్లయితే ప్రజలకు ఆరోగ్య సేవలు సంపూర్ణంగా అందిస్తామన్నారు. ఇప్పటి నుండి ప్రతి నెల ప్రజారోగ్య అధికారులచే సమన్వయ సమావేశాలు నిర్వహించి చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ వెంకటరమణ, ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి చంద్రశేఖర్, జిల్లా మీడియా అధికారి ఏ అంజయ్య గౌడ్, జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రోగ్రాం అధికారి జి కిరణ్ కుమార్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

